ప్రగతి పథం.. సంక్షేమ రాజ్యం

- 'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేష స్పందన
- 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ నినదించిన జనం



పీలేరు : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,



కేవీపల్లె : స్థానికులకు కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినదిస్తున్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతూ, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని నేతలు తెలిపారు. కావున వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వారు కోరారు.

పీలేరు : పీలేరు పట్టణంలోని ఐదు గ్రామ సచివాలయాల పరిధితోపాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం గురువారం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని తెలిపారు. అదే జగనన్న ప్రభుత్వం ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.టి.రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచ్ హబీబ్‌బాషా, పార్టీ మండల కన్వీనర్ జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కడప గిరిధర్‌రెడ్డి, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మహిత, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ ఆనంద్, నాయకులు జయపాల్‌రెడ్డి, శ్రీనాథరెడ్డి, చక్రధర్, విక్టరీ వెంకటరమణ, అనురాధ, కాలనీ చిన్న, నాగభూషణం, మునీర్, అబీద్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

కురబలకోట : మండలంలోని వివిధ గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాలతో జెడ్పీటీసీ బైసాని జ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ బి.దస్తగిరి ఆధ్వర్యంలో నందిరెడ్డిగారిపల్లె నాయకులు మదార్ సాబ్, కన్వీనర్ బండపల్లె కృష్ణారెడ్డి గృహ సారథులతో కలసి చేనేతనగర్‌లో విస్తృతంగా పర్యటించారు. గడప గడపకు వెళ్లి స్టిక్కర్లు అతికించారు. జగనన్న నేతన్న నేస్తంతో తమ బతుకులు బాగుపడ్డాయని చేనేత కార్మికులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వేమనారాయణరెడ్డి, ముబారక్, అరవిందర్‌రెడ్డి, పృథ్వీ, నూర్ మహమ్మద్, నాయక్, మిథున్, వసంత, నరసింహులు, శెట్టి భానుప్రకాష్ పాల్గొన్నారు.

కలికిరి : మండలంలోని మునెళ్లపల్లి గ్రామం మూరేవాండ్లపల్లి, కలికిరి పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్, ఇందిరమ్మకాలనీ, కుప్పలమిట్ట, మేడికుర్తి, గుట్టపాళెం, మర్రికుంటపల్లి, టి.సండ్రావారిపల్లి, గుండ్లూరు, అద్దవారిపల్లి, మహల్ గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ పేర్కొన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రమేష్ కుమార్ రెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ రెడ్డెప్ప, ఎంపీటీసీ సభ్యురాలు షాహీనా నాయకులు రత్నశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివాజీ, రఘు, సిద్దయ్య, భద్రయ్య, ఇనాముల్లా, శ్రీకాంత్, మహేంద్రరెడ్డి, మల్లికార్జున, ఉస్మాన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

కలకడ : మండలంలోని గుడిబండతోపాటు పలు గ్రామాల్లో కలికిరి మార్కెట్ కమిటీ చైర్మన్ బరకం రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ జల్లా క్రిష్ణకుమారి, కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మోహన్‌రాజ్, కన్వీనర్, సింగిల్‌విండో అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు , వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ వలంటీర్లు, గృహ సారథు విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. తిరిగి మరిన్ని సంక్షేమ పథకాల లబ్ధిని పొందడానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితురాలు సరళ, జీవీ కిషోర్, రామచంద్ర, శ్రీనివాసులురెడ్డి, కుమార్‌రెడ్డి, ఆర్‌వీ, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మన్న, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

కేవీపల్లె : వగ్గ, ఎంపీపల్లె తదితర పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, వ్యత్యాసాలపై వివరించారు. మాజీ జెడ్పీటీసీ జయరామచంద్రయ్య, సర్పంచ్‌లు రెడ్డికాంతమ్మ, రత్నాకర్ రెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, ఈశ్వరయ్య, నాయకులు రామకొండారెడ్డి, ఖాదర్‌బాషా, హర్షవర్దన్‌రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, శ్రీనివాసులు, వారాధిరెడ్డి పాల్గొన్నారు.

మదనపల్లె : అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు పలుకుదామని 12వ వార్డు కౌన్సిలర్ జింకా రాధమ్మ అన్నారు. 12వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతితో కలిసి మా నమ్మకం నువ్వే జగన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా, జగనన్నే మా భవిష్యత్తు కరపత్రాలు పంపిణీ చేసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారి అనుమతితో ఇంటికి జగనన్న స్టిక్కర్లను అతికించారు. 82960 82960 నంబరుకు మిస్డ్ ఫోన్‌కాల్ చేయించారు.



కురబలకోట : చేనేతనగర్‌లో జగనన్న స్టిక్కర్లను అతికిస్తున్న నాయకులు



కలికిరి : మూరేవాండ్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



మదనపల్లె : ఇంటికి జగనన్న స్టిక్కర్‌ను అతికిస్తున్న కౌన్సిలర్ జింకా రాధమ్మ



కలకడ : వృద్ధుడికి కరపత్రం ఇస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్‌రెడ్డి

క్లుప్తంగా

టమాట బాక్సు ధర రూ.80



ములకలచెరువు మార్కెట్‌యార్డుకు వచ్చిన టమాట క్రేట్లు

ములకలచెరువు: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో టమాట ధరలు రోజురోజుకు తగ్గుముఖం పడుతున్నాయి. గురువారం మార్కెట్‌కు వచ్చిన నాణ్యమైన 30 కేజీల టమాట బాక్సు రూ. 80 పలికాయి. కనీసం కూలి డబ్బులు రావడం లేదని రైతులు వాపోతున్నారు.

ఆటో కార్మికుల నిరసన



ఎస్‌ఐకు వినతిపత్రం అందిస్తున్న ఆటో కార్మికులు

వాల్మీకిపురం : పట్టణంలో కలసికట్టుగా ఉన్న ఆటో డ్రైవర్లపై కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మండలంలోని ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు గురువారం నిరసన వ్యక్తం చేశారు. గాంధీ బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి, ఇన్‌చార్జి ఎస్సై దిలీప్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఆటో కార్మికులుగా కులాలకు అతీతంగా అందరూ కలసికట్టుగా ఉంటూ జీవనం సాగిస్తున్నామని, అయితే బయటి వ్యక్తుల కారణంగా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. దీనిపై స్పందించిన ఎస్సై దిలీప్ కుమార్ ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్, బాలు, ముబారక్, మధు, ఆనంద్, గంగాధర్, సద్దాం, జగదీష్, మహేష్, శ్రీనివాసులు, గౌస్, సాయికిరణ్, ఖాదర్‌బాషా, తేజ, సైపుల్లా, సలీం, పతి తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి ప్రచార భేరీ



గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

వాల్మీకిపురం : దేశ ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దింపి.. దేశాన్ని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ అన్నారు. గురువారం స్థానిక గాంధీబస్టాండ్ వద్ద ప్రచార భేరీ గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలపై ఈ నెల 14 నుంచి 30 వరకు పీలేరు నియోజకవర్గంలో ప్రచార భేరీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించలేదని, విభజన హామీలు అమలు చేయలేదని పేర్కొన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీలు, పోలవరం నిధులు, రైల్వే జోన్‌ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ కుమార్, నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు హరికృష్ణ, సయ్యద్‌బాషా, మురాషా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆధార్ కేంద్రం ఏర్పాటు



ఆధార్ కేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

పెద్దతిప్పసముద్రం : మండలంలోని తుమ్మరకుంట గ్రామ సచివాలయంలో గురువారం ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. ఈ కేంద్రాన్ని ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, సచివాలయ మండల కన్వీనర్ డ్రిప్ రమణ, ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు లోకేష్ రెడ్డి, మంజునాథ్‌రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఆధార్ సేవలను చుట్టు పక్క గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజల సౌకర్యార్థం సచివాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు.

మసీదుకు రూ.2 లక్షలు మంజూరు



మతపెద్దలకు చెక్కు అందిస్తున్న నాయకులు

బి.కొత్తకోట : మండలంలోని గోళ్లపల్లె పంచాయతీ చీకుచెట్టుపల్లెలో మసీదు నిర్మాణం కోసం మండల పరిషత్ నిధుల నుంచి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గురువారం రూ.2 లక్షలు మంజూరు చేయించారు. మసీదు పనులు చేపట్టేందుకు రూ.2 లక్షల చెక్కును సింగిల్‌విండో చైర్మన్ అమరనాథ్, సర్పంచు పుష్పలత మతపెద్దలకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మిషన్ రామిరెడ్డి, ఎంపీటీసీ విమలమ్మ ఆనంద్, మాజీ ఎంపీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు మస్తాన్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ నేరేళ్ల రెడ్డిహరి, ఆర్‌బీకే చైర్మన్ సిద్దారెడ్డి పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం : మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చింతపర్తి ఆర్ఎస్ రోడ్డు, పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, కాలువలు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ దీపాలు, పింఛన్లు, ఇళ్లు తదితరాల సమస్యలను ఎమ్మెల్యే చింతల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వలంటీర్లు పని చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వలంటీర్ల ద్వారా అధికారుల దృష్టికి తీసుకొస్తే, పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడివో షబ్బీర్ అహ్మద్, తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్, ఈవో ఉదయ్ కుమార్, సర్పంచ్ గంగులమ్మ, నాయకులు కేశవ రెడ్డి, నీళ్లభాస్కర్, అబ్దుల్ కలీమ్, రఘు, ఓరుగంటి రమేష్, లక్ష్మినారాయణ రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, శ్రీనాథరెడ్డి, వెంకట్రమణ, కిరణ్ కుమార్, మోహన్ రెడ్డి, ఫారుఖ్, చెంగల్‌రెడ్డి, మెంబర్ శీనా, నల్లంకి నరసింహులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్ల పరిశీలన

పీలేరు : 2023–24 విద్యా సంవత్సరానికి జగనన్న విద్యాకానుక (జేవీకే) కిట్లు భద్ర పరచడానికి స్టాక్ పాయింట్లను ఏపీ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్, స్టాక్ పాయింట్ జిల్లా అబ్జర్వర్ ఎం. వెంకట కృష్ణారెడ్డి పరిశీలించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని తనిఖీ చేశారు. జేవీకే–4 మండల కమిటీ సభ్యులు ఎంఈవో, ప్రధానోపాధ్యాయులు, ఏపీఎం, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐఈఆర్‌టీలు, సీఆర్‌పీలు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లతో సమావేశం నిర్వహించారు. జగనన్న విద్యాకానుక కిట్లను భద్రపరచడం, పాఠశాలలకు చేరే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బాలాజీ నాయక్, ఏపీఎం లక్ష్మణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జేవీకే కమిటీ సభ్యులతో స్టాక్ పాయింట్ జిల్లా అబ్జర్వర్ ఎం. వెంకటకృష్ణారెడ్డి

భూసార పరీక్షతో అధిక దిగుబడి

మదనపల్లె : భూసార పరీక్షతో అధిక దిగుబడి సాధించవచ్చునని మదనపల్లె వ్యవసాయశాఖ ఏడీఏ శివశంకర్, భూసార పరీక్షా కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటరమణ అన్నారు. గురువారం మదనపల్లె వ్యవసాయ శాఖ కార్యాలయంలో మట్టినమూనా పరీక్ష శిక్షణా వారోత్సవాల్లో భాగంగా ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఏవో నాగప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే ప్రతి రైతు భరోసా కేంద్రానికి మట్టి నమూనా సేకరణకై లక్ష్యాలు నిర్దేశించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ పాల్గొన్నారు.

గుర్రంకొండ : భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయాధికారిణి రత్నమ్మ అన్నారు. స్థానిక ఆర్బీకేలో సిబ్బందికి భూసార పరీక్షలు నిర్వహించే విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షలకు ఏప్రిల్, మే నెలలు చాలా అనువైనవన్నారు. భూసార పరిక్షలు ప్రతి మూడు సంవత్సరాలకొక మారు చేయించాలన్నారు. అనంతరం సమీప పొలాల్లో మట్టినమూనాలను ప్రయోగాత్మకంగా సేకరించే కార్యక్రమం ప్రదర్శన ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అనిత, ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



గుర్రంకొండ : సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారులు

కలికిరి : నేల ఆరోగ్యం, భూసార పరీక్షలపై వ్యవసాయాధికారులు మండల స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకిపురం ఏడీఏ వాణిశ్రీ, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ ఎంపీ శ్రీకాంత్ మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ, భూ సార పరీక్షల ఆవశ్యకత, నేల రకాలు, నీటిలో గల ఉదజని, లవణ సూచిక, సేంద్రీయ కర్బనం ప్రాముఖ్యత, నేల పోషక విలువలతో పంటకు ఉపయోగం తదితరాలపై ఆర్బీకేల సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో ఏఒ మమతారెడ్డి, ఆర్బీకేల సిబ్బంది పాల్గొన్నారు.

పీలేరు : మండలంలోని దొడ్డిపల్లె రైతు భరోసా కేంద్రం పరిధిలో నేల ఆరోగ్యం, భూసార పరీక్షలపై ఆర్‌బీకే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏవో రమాదేవి మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా భూమి సారాన్ని పరీక్షించి పంట పండించడానికి నేలకు సరిపడా పోషకాలను అందించవచ్చునన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎం.నజీర్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

కురబలకోట : సమగ్ర భూ రీసర్వేలో భాగంగా గురువారం కురబలకోట దగ్గరున్న మద్దిరెడ్డిగారిపల్లె వద్ద డ్రోన్ సర్వే నిర్వహించారు. తహశీల్దారు ఎం.భీమేశ్వరరావు ఆధ్వర్యంలో మండల సర్వేయర్ భువనేశ్వరి నేతృత్వంలో వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా డ్రోన్ సర్వేలు నిర్వహిస్తోందన్నారు. ఇందుకు రైతులంతా సహకరించాలన్నారు.



డ్రోన్ సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

రీసర్వే సరిహద్దు రాళ్లు సక్రమంగా నాటించాలి

గుర్రంకొండ : గ్రామాల్లో రీసర్వే చేసిన పొలాలకు సరిహద్దు రాళ్లను సక్రమంగా నాటించాలని తహసీల్దార్ ఖాజాబీ అన్నారు. గురువారం మండలంలోని టి.రాచపల్లెలో రీసర్వే సరిహద్దు రాళ్లు నాటించే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీసర్వే ముగిసి భూహక్కు పత్రాలు పొందిన రైతులకు ప్రభుత్వం సరిహద్దు రాళ్లను సరఫరా చేసిందన్నారు. భూహక్కు పత్రాలలో పొందుపరిచిన విధంగా పొలాల మధ్య సరిహద్దు సర్వే రాళ్లను నాటించాలన్నారు. మండలంలో రీసర్వే ముగిసి భూహక్కు పత్రాలు పంపిణీ చేసిన మర్రిమాకులపల్లె, అమిలేపల్లె, సంగసముద్రం గ్రామాలకు వారం రోజుల్లోగా సర్వే రాళ్ల సరఫరా అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రెడ్డిశేఖర్, వీఆర్వో కోటిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం

పీలేరు రూరల్ : సమష్టి కృషితో క్షయవ్యాధిని నిర్మూలిద్దామని సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో క్షయ మిత్రల ద్వారా క్షయవ్యాధి గ్రస్తులకు పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్షయ వ్యాధికి ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తోందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్షయవ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వైస్ ఎంపీపీ ఎస్.వి. చలపతి, నాయకులు నరసింహారెడ్డి, ఇబ్రహీం, మహితా ఆనంద్, భాస్కర్‌రెడ్డి, కాలనీ చిన్న, మునీర్, అబీద్, గడిబాషా, జోహార్, కాలేషా, హబీబ్, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, డాక్టర్ కార్తీక్ కుమార్, సూపర్‌వైజర్లు మోహన్, కుసుమకుమారి, పవన్‌కుమార్ పాల్గొన్నారు.



క్షయవ్యాధి గ్రస్తులకు పోషకాహారం పంపిణీ చేస్తున్న సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా

పేదలకు మెరుగైన వైద్య సేవలు

బి.కొత్తకోట: సామాజిక కమ్యూనిటీ ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం సీహెచ్‌సీలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయన పేదలకు అందిస్తున్న వైద్యసేవలు, ఉచితంగా అందిస్తున్న ఔషధాలు, ఉచిత ఆపరేషన్ల గురించి వివరించారు. వైద్య కోసం వచ్చే పేదల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వారికి వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆస్పత్రికి అభివృద్ధికి, వైద్యసేవలకు సౌకర్యాలు కల్పించారని అన్నారు. చిన్నపిల్లల వైద్యులు సతీష్‌కుమార్ నియమితులైనట్టు చెప్పారు. ఇకపై చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. సమావేశంలో వైద్యులు హసీనా బేగం, ఆరీఫుల్లా, సత్య, దుర్గాదేవి, కమిటి సభ్యులు నక్కా మహేష్, పసుపులేటి మోహన్‌బాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్

నేడు రక్తదాన శిబిరం

మదనపల్లె సిటీ : అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు స్కౌట్స్ మాస్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు జరిగే శిబిరానికి రక్తదాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమాన్ని డీఈఓ పురుషోత్తం, డివైఈఓ క్రిష్ణప్ప ప్రారంభిస్తారన్నారు.

35 లీటర్ల నాటు సారా స్వాధీనం

నిమ్మనపల్లె : మండల పరిధిలోని వెంగంవారిపల్లె పంచాయతీ కొండసానివారిపల్లె క్రాస్ వద్ద ఓ వ్యక్తి వద్ద నుంచి 35 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు ఇన్‌చార్జి ఎస్ఐ సుధాకర్ తెలిపారు. గురువారం వాల్మీకిపురం మండలం మేకలవారిపల్లెకు చెందిన తుపాకుల భాస్కర (35) సారా అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడి చేసి కొండసానివారిపల్లె వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు. అతని వద్ద నుంచి 35 లీటర్ల స్వారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు వివరించారు.

ఆర్ఐ బాధ్యతల స్వీకరణ

ములకలచెరువు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా ఆర్.వీరాంజనేయులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలకడ నుంచి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని ఆర్ఐ పేర్కొన్నారు.

మున్సిపాలిటీలో అంబేడ్కర్ జయంతి

మదనపల్లె : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమీళ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

వైఎస్సార్ రైతు భరోసాకి మరో అవకాశం

కలకడ : వైఎస్సార్ రైతు భరోసా పొందడానికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు మండల వ్యవసాయఅధికారిణి గౌరి గురువారం తెలిపారు. ఇది వరకూ రైతుభరోసా డబ్బు పడని రైతులు వెంటనే ఆయా సచివాలయాల పరిధిలోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. వారు మే మాసంలో పడనున్న వైఎస్సార్ రైతు భరోసా పొందవచ్చునని తెలిపారు.

ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ధర్నా

పీలేరు రూరల్ : గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ, డీబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్, సాయిసంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ గేట్ వేలం

తంబళ్లపల్లె: తంబళ్లపల్లె పంచాయతీకి రూ.2.66 లక్షల ఆదాయం వచ్చినట్లు సర్పంచ్ నీలూఫర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం దినసరి మార్కెట్ గేట్ వేలం పాట నిర్వహించారు. రెడ్డిశేఖర్ రూ.2.66 లక్షలకు పాటను దక్కించుకున్నారు. ఈ మొత్తాన్ని పంచాయతీ అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

ఈబీసీ నేస్తంతో ఆర్యవైశ్యులకు న్యాయం

మదనపల్లె సిటీ : ప్రభుత్వం అమలు చేస్తున్న ఈబీసీ నేస్తంతో ఆర్యవైశ్యులకు న్యాయం జరిగిందని ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షులు గార్ల చంద్రమౌళి తెలిపారు. అన్ని కులాలతోపాటు ఆర్యవైశ్యులను కూడా పేదవారిగా గుర్తించి ఈబీసీ నేస్తం ద్వారా లబ్ధి చేకూర్చారన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషాలకు ఆర్యవైశ్యుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఆసుపత్రి భవనం పరిశీలన

సిద్దవటం : మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని గురువారం కాంట్రాక్టుతో కలిసి ఏపీఎంఎస్ఐడీసీ డీఈ నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవనం ముందు భాగాన సీసీరోడ్డు, ముఖద్వారం వద్ద ఆర్చీ నిర్మాణ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేసి మే నెలలో కొత్త భవనం ఉపయోగంలోకి రానున్నదన్నారు. ఈ ఆసుపత్రి నూతన భవనం నిర్మాణానికి నాబార్డు కింద రూ.6 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. జీఎస్టీ 12 నుంచి 18కి పెంచడంతో నిధులు సరిపోక మొదట అంతస్తులో పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఆయా పనులు పూర్తయ్యేందుకు దాదాపు రూ.1.50 కోట్ల నిధులతో కూడిన అంచనాలను జిల్లా కలెక్టర్‌కు పంపనున్నామన్నారు.

విగ్రహావిష్కరణకు రానున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

ఓబులవారిపల్లె : అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని చిన్నఓరంపాడు క్రాస్ రోడ్డులో శుక్రవారం రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు హాజరవుతారన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాయచోటి టౌన్ : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అందజేశారు. గురువారం ఆయన కార్యాలయంలో రాయచోటి రూరల్ పరిధిలోని కాటిమాయకుంట బొట్లచెరువుకు చెందిన ఒక బాధితుడికి రూ.లక్ష, అలాగే గాలివీడు మండలం గరగుపల్లెకు చెందిన మరో బాధితుడికి రూ.60 వేలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కాటిమాయకుంట వైఎస్సార్‌సీపీ నాయకుడు శంకర్ రెడ్డి పాల్గొన్నారు.